తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
26 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



# భరత్‌ని గెలిపించి మోడీకి బహుమతివ్వండి

- దేశంలో ఆధారం లేని అభాగ్యులకు ఆధారం, గ్యారెంటీ నరేంద్ర మోడీ
- భరత్ ప్రసాద్‌ను గెలిపించి మోడీకి బహుమతిగా ఇవ్వండి
- గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్
- బిఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకతకు 10 ఏళ్ళు పడితే కాంగ్రెస్‌కు 100 రోజులే పట్టింది
- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి
- ప్రజల్లో ఉత్సాహం చూస్తుంటే గెలిచిన ఆనందంగా ఉంది
- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25(జనం సాక్షి):**
నరేంద్రమోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా ప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ లో ప్రసంగించారు. ఈ సందర్భంగా భూపేంద్ర బాయ్ పటేల్ మాట్లాడుతూ దేశంలో ఆధారం లేని అభాగ్యులకు ఆధారం, గ్యారెంటీ నరేంద్ర మోడీ అని ఆయన అన్నారు. దేశంలో అవినీతి అక్రమాలను అరికట్టడం, ధరల నియంత్రణ, దేశ అభివృద్ధి లో మోడీ ప్రధాన భూమిక పోషించి దేశాన్ని అగ్రగామిగా నిలిపారని ఆయన అన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గుర్తింపు తీసుకువచ్చి ప్రపంచ దృష్టిని భారతదేశం వైపుకు మలిపిన గొప్ప నాయకులు నరేంద్ర మోడీ అని ఆయన అభివర్ణించారు. దేశానికి నేడు మోడీ అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే ఒక పవర్ ఫుల్ నేతగా మోడీ పేరు తెచ్చుకున్నార న్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికలలో మోడీ కంటే మించిన బలమైన నాయకుడు లేడన్నారు. దేశ వికాసానికి బిజెపి ఒక్కటే ప్రామాణికమని దానికి ప్రధానిగా మోడీ మాత్రమే అర్హుడని భూపేంద్ర పటేల్ అన్నారు.

మెయిన్‌లో

## అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**మక్తల్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలే ని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఇవాళ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. 4లో..

## ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

### మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 6 గ్యారంటీలను గాలికి వదిలేసి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ కు భవిష్యత్తులో మనుగడ ఉండదని , వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు . గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, కాంగ్రెస్ హయాంలో తాగునీటి కోసం బిందెలు పట్టుకొని బయటి ప్రాంతాలకు వెళ్లే దినాలు మళ్ళీ వచ్చాయన్నారు . బస్సులల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించాక మహిళలు చేయి ఎత్తితే బస్సులు ఆపక ఇబ్బందులకు... 4లో..

## మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ దే

### బిఆర్ఎస్ యువ నాయకులు రవితేజ



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం సాధిస్తారని ఆ పార్టీ యువ నాయకులు పట్నం రవితేజ భీమా వ్యక్తం చేశారు. గురువారం మెదక్ లొ నామినేషన్ వేసిన అనంతరం రవితేజ మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతోగెలవడం ఖాయం అన్నారు.మెదక్ పార్లమెంట్ ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. యువత బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి కారు గుర్తుకు ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ సాయి విద్యార్థుల ప్రభంజనం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మార్చ్ 2024లో నిర్వహించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నారాయణ పేట పట్టనానికి చెందిన శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరాము లో1000 మార్కులకు గాను ఎంపీసీ విభాగం లో అజమాత్ తాంకిన్ 988, దీపిక 985, బైపీసీ విభాగంలో మెహరాజ్ టాబస్సుమ్ 988, షిఫ అంజూమ్ 971, సిఈసీ విభాగంలో ప్రగతి 950 తో బాటు ఉత్తమ ఉత్తీర్నత సాధించారు.అదేవిధంగా మొదటి సంవత్సరాము లో ఎంపీసీ విభాగం లో 470 మార్కులకు గాను మహతి శ్రీ 465, ఫర్హాన్ అహ్మద్ 461, బైపీసీ విభాగం లో 440 మార్కులకు గాను సఫ్ఎంఎం అంజుం,434, సప్నూరా అంజుం,429, ఆయేషా,429, సనోవర్ 429,సి ఇ సి విభాగం లో 500 గాను మైథిలి 459, వి. లక్ష్మి 450, ఎంఈసి విభాగంలో వేదశ్రీ దగే 466, సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# చదువుల్లో రాణిస్తున్న అంబటి హర్షవర్ధన్ సాయి

**హర్షవర్ధన్ సాయికి రాష్ట్ర స్థాయి 10వ ర్యాంక్**



**చేర్యాల ఏప్రిల్ 25, (జనంసాక్షి) :**
చేర్యాలకు చెందిన అంబటి అంజయ్య గౌడ్ కుమారుడు అంబటి హర్షవర్ధన్ సాయి కి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 973/1000 శ్రీచైతన్య జూనియర్ కాలేజీ హైదరాబాద్ లో చదివిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థి ప్రతిభను కన పరచినందుకు బంధు మిత్రులు అభినందించారు. 2024 క్లాట్ నేషనల్ లా యూనివర్సిటీ నిర్వహించిన కామన్ లా ఎంట్రన్స్ టెస్ట్ లో స్టేట్ 10వ ర్యాంక్ సాధించాడు. ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యం అని హర్షవర్ధన్ సాయి విలేఖరులతో మాట్లాడుతూ అన్నాడు. చిన్నప్పటి నుండి పట్టుదలతో నా కుమారుడు ఏకాగ్రతతో చదువుచున్నాడని సాయి తండ్రి అంబటి అంజయ్య గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**మక్తల్ ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని గురువారం మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కర్ని పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ మలేరియా వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మలేరియా వ్యాధి దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి వస్తుందని మలేరియా నివారణకు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. మంచి నీటిపై మూతలు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని అన్నారు. వైద్యుడు చెప్పే సూచనలు సలహాలు పాటించి దోమల నివారణకు సహకరించి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.మల్లిఖార్జున్, డా.హబీబ్, డా.వినోద్ కుమార్, డా.శ్రీలత, డా.సమీనా, డా.నాజీరా, సిబ్బంది శ్రీధర్ కుమార్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యదర్శి కోస్గి సతీష్ కుమార్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ రూరల్ మండలం గాజులపేట లోని 70వ బూత్ లో ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ కు మద్దతుగా పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కోస్గి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి మోదీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డికె అరుణ ను గెలిపించాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు, 370 ఆర్టి కల్ రద్దు, ట్రిబుల్



తలక్ రద్దు, ఆయుష్ మాన్ భారత్ పథకం ద్వారా ఆరోగ్యా బీమా, గరిబ్ కళ్యాణ్ అన్నా యోజనా పథకం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల ఉచిత రిషన్, స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగు దొడ్డి నిర్మాణం, ప్రధానమంత్రి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికి 100 రోజుల ఉపాధి కల్పిస్తూ రోజుకి 300 రూపాయలు ఇస్తున్నారని, చిరు వ్యాపారులకు ముద్ర యోజ న ద్వారా రుణాలు తో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టిక ఆహారం ఇస్తున్నారని ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపేట గ్రామ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా, మండల స్థాయి నాయకులతో పాటు , మండల ఉపాధ్యక్షులు ఎ.ముణయ్య, ఒబిసి మోర్చ మండల ఉపాధ్యక్షులు బి యాదయ్య వాల్మీకి, నాగరాజు, విజయ కుమార్, వెంకటయ్య, మహేష్, హర్ష, అయ్యగారి శివ, ఎర్రుల శివ, లిక్కి నర్సింలు, పాండు, ఎల్ వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 25 జనం సాక్షి.**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీకి చెందిన బొల్లెద్దుల లక్ష్మమ్మ నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది .ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికితీసుకువెళ్లగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన చేయూత కింద ఆర్థిక సాయం అందజేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి శ్రీహరి రాజును బీరం రాజశేఖర్ రెడ్డిని ఆదేశించడంతో ఒకరు ఒకరు 5000 రూపాయల చొప్పున వారికి ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ వాయుద్దీన్, శ్రీహరి రాజు, మిత్రబృందం ఈ కురుమన్న ఆశన్న, టైలర్ అంజి, రాజు, మేస్త్రి అంజి, బొలమోని ఆంజనేయులు, గంగపుత్ర కాలనీవాసులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

## సలేశ్వరం జాతరలో జోగులాంబ గద్వాల జిల్లా పోలీసుల సేవలు

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా సలేశ్వరం బందోబస్తు డ్యూటీలో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు దర్శనానికి వచ్చిన భక్తుడికి ఫిట్స్ రాగ అక్కడే ఉన్న జిల్లా పోలీసులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి దర్శనానికి వచ్చిన భక్తుడిని ప్రాణాపాయం నుండ కాపాడి సురక్షితంగా పంపించడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలోని సలేశ్వరం జాతర సందర్భంగా జోగులాంబ జిల్లా నుండి బందోబస్తు నిమిత్తం విధులలో ఉండగా బుధవారం తల నిలాల సమర్పించే ప్రదేశములో దర్శనానికి వచ్చిన చెంచు పెంటకు చెందిన శివ అక్కడే ఫిట్స్ వచ్చి క్రింద పడిపోగా అక్కడె విధులలో ఉన్న జిల్లా కు చెందిన సాయుధ దళ సిబ్బంది వెంకట్రములు, రాముడులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడి కొన్ని



నిమిషాల తరువాత భక్తుడు మేలుకున్నక సురక్షితంగా వెళ్లేటట్లు సేవలు అందించడం జరిగింది. అక్కడే ఉన్న ప్రజలు ఈ మొత్తం సంఘటనను చూసి జిల్లా పోలీస్ సిబ్బంది అందించిన సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. సలేశ్వరం జాతరలో ప్రమాదంలో ఉన్న భక్తుడికి సేవలు అందించి సురక్షితంగా పంపిన సంఘటన పై జిల్లా ఎస్పీ రితిరాజ్ సిబ్బందినీ అభినందించారు.

## కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంను విజయవంతం చేద్దాం

**ఎస్సై చంద్రకాంత్**



**మానవపాడు, ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. మానవ-పాడు మండల పరిధిలోని.. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు, కొర్విపాడు గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడును అని ప్రజలందరూ సహకరించాలని మానవపాడు ఎస్సై చంద్రకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



## గుజరాత్ సీఎంను సన్మానించిన జ్యోతి రమణ

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 25 (జనంసాక్షి)**
నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపునకు కృషి చేయుటకు ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ వచ్చిన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పాటిల్‌ను రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా జైంట్ ట్రెజరర్ వనపర్తి మాజీ కౌన్సిలర్ జ్యోతి రమణ కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాదును అత్యధిక మెజార్టీతో గెలిపించి మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీనిచేయాలని జ్యోతి ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.



## అంగన్వాడి కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే

**మల్దకల్ ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో గురువారం ఈసీసీ డే, గ్రాడ్యుయేషన్ డే ప్రీస్కూల్ పిల్లలతో జరుపుకున్నారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికారం సక్రమంగా అందించాలని ప్రతి ఒక్కరూ మెనూ ప్రకారం అంగన్వాడి కేంద్రాలలో అమలు చేయాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, అంగన్వాడి టీచర్స్ వరలక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మీదేవి అనంతమ్మ, హెల్పర్స్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీ ప్రతిష్ట దిగజార్చేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి


## పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బత్తిని రాము డిమాండ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పాలమూరు యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ మరియు ఫార్మసి ప్రిన్సిపాల్ ల మధ్య జరుగుతున్న గొడవలపై వైస్ ఛాన్సలర్ చొరవ తీసుకోవాలని పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని విద్యార్థులను కులాల వారీగా విడదీసి వాళ్ళ స్వార్థ స్వలాభం కోసం పెడదోవ పట్టిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీతో సంబంధంలేని అనధికార వ్యక్తులు ఇష్టానుసారంగా వాహనాలు



తీసుకొని వచ్చి పంచాయతీలకు, పైరవీలకు ఫార్మసీ కళాశాల అడ్డగా మారుస్తున్నారు. ఉద్యోగులను భయాందోళనకు గురిచేసే విధంగా బయట వ్యక్తులు వచ్చి కళాశాలలో వ్యవహరిస్తున్నారని, ఈ విషయంపై నిఘ పెట్టి విద్యార్థులకు అసౌకర్యం కల్పించకుండా చూడాలని ఆయన కోరారు. పాలమూరు యూనివర్సిటీ ప్రతిష్టను దిగదర్చేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న చిన్న కాంట్రాక్టు ఉద్యోగాలు చేసుకుంటున్న మాల, మాదిగ ఉపకులాలకు సంబంధించిన ఉద్యోగులను లేనిపోని ఆడిట్‌ల పేరుతో వారి శాలరీ స్లిప్పులు పేరుతో వైట్ పేపర్ల మీద సంతకం పెట్టాలని, ఇలా రకరకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని, వీటన్నిటిపై సమగ్రమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, లేనియెడల విద్యార్థులతో విద్యార్థి సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్‌పియు అధ్యక్షులు పవన్ రెడ్డి, ఎమ్ ఎస్ ఎఫ్‌పియు అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ, ఎస్ఎస్‌యు యూనివర్సిటీ అధ్యక్షుడు సురేందర్, బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాసు, విద్యార్థి సంఘాల నాయకులు పుట్టపాగ వంశీ, వెంకటేష్, వినయ్, ఆంజనేయులు, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి పి. చెంద్రశేఖర్ మాతృ మూర్తి శారదమ్మ గత పది రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో చంద్రశేఖర్ నివాసంలో నిర్వహించిన శారదమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ఇండియా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 25 (జనం సాక్షి)**

వనపర్తి నియోజకవర్గంలో ఉన్న వికలాంగులు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బలపరిచిన నాగర్ కర్నూలు బిఆరెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీ గెలిపించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వనపర్తి నియోజకవర్గం 11000 పై చిలుకు వున్న వికలాంగుల ప్రతి ఇంటికి ప్రతి మండల కమిటీ సభ్యులు వెళ్లి ప్రతి వికలాంగుల ఓటు, వాళ్ళ కుటుంబ సభ్యుల ఓట్లు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి వికలాంగుడు తీసుకోవాలని బెస్త యాదగిరి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, కార్యదర్శి విజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదిలేటి జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాథ్, జిల్లా మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, సహాయ కార్యదర్శి రమ్మి గోవిందమ్మ, మహేశ్వరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## పతంజలి యోగ సమితికి మైక్ సెట్ వితరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ (జనం సాక్షి):**

నారాయణపేటలోని పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజూ స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను మైక్ సెట్ కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రామకృష్ణ 25 వేల రూపాయల చెక్కును అతడి తల్లిదండ్రుల చేతుల మీదుగా పతంజలి యోగాసమితి కమిటీ వారికి అందించారు. కార్యక్రమంలో విశ్వ మానవతా సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ అల్లూరి శ్రీనివాస్ చౌదరి, పతంజలి యోగా కమిటీ అధ్యక్షులు సురేష్ సభ్యులు రాజేంద్ర లాహోటి, సుదర్శన్, వెంకటేష్, బాలప్ప, మల్లికార్జున్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, బలవీరు శ్రీమతి విజయలక్ష్మితో పాటు నిత్య యోగా సాధకులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటిసి దంపతుల వివాహాదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 (జనం సాక్షి):**

డామరిగిడ్డ మండల మాజీ జెడ్పీటిసి వెంకటమ్మ,మాజీ సర్పంచ్ మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె.భీమయ్య వెంకటమ్మ దంపతుల వివాహ వార్షకోత్సవ వేడుకలు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని చలి వెంద్రంలో నాటి సహా విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. 1981-83 ఇంటర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో మిత్రుడు కే భీమయ్యగౌడ్ దంపతుల వివాహ మహోత్సవ దినాన్ని పురస్కరించుకొని మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ మిత్రులు జి.రఘువీర్ ,బివియన్ రెడ్డి, బివి రాములు, అన్న సారం గోపాల్ రెడ్డి, రామ కృష్ణ కళ్యాణి, ఉమా టైపు ఓం ప్రకాష్ నారాయణ రిటరి టీచర్ మల్లికార్జున్ రిటైర్డ్ టీచర్,కానుకుర్తి నారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిత్ర బృందం వారు మాట్లాడుతూ ఇలాంటి మిత్ర బృందాన్ని కలిగి ఉండడం నా అదృష్టమని ఈ బృందం తరఫున గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ చలివేంద్రంలో నిర్వహిస్తున్న నీటి వితరణ తో పాటు ప్రతి బుధవారం మజ్జిగ



విత్తరణకు సహకరిస్తున్న మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకంగా తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని కొనసాగించిన దామరగిద్ద భీమయ్య గౌడ్ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్ ప్రచారంలో 'ఫీల్డ్' అసిస్టెంట్

**మాగనూర్ ఏప్రిల్ 25 (జనం సాక్షి):**

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కొత్తపల్లి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ ఫీల్డులో పనిచేస్తున్నాడు అని గ్రామస్తులు తెలిపారు. అది వాస్తవమేనని గురువారం ఎమ్మెల్యే శ్రీహరి కొత్తపల్లి, మరియు గుర్రవ్ లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ గావ్ ఏక్ గంటె కార్యక్రమంలో భాగంగా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ అడ్డంగా దొరికి పోయాడు. ఎమ్మెల్యే తన కులమెనని తనను ఎవర్ ఏమి చేయలేరని ధీమాతో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నాడు. ప్రభుత్వ వేతనం తీసుకుంటూ ఒక పార్టీ ప్రచారంలో పాల్గొనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## హస్తం గూటికి చేరిన కో ఆప్షన్ మెంబర్ హైదర్ సాబ్

**మల్దకల్ ఏప్రిల్ 25 (జనం సాక్షి)**

గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ మెంబర్ ఎల్కూర్ హైదర్ సాబ్, శేషంపల్లి నర్సింహులు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పబడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రజలకు సేవలు చేసుకోలేక పోయానని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే దిశగా కృషి చేస్తానని హైదర్ సాబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, జమ్మిచేడు సురేష్, తిమోతి, గోపాల్ వర్మ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, కృష్ణయ్య గౌడ్, స్వామి నాయుడు, రాము యాదవ్, సుభాస్, గోపాల్, లక్ష్మణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 25 (జనం సాక్షి)



మే నెల 13న సార్వత్రిక లోక్ సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.యం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు, అలాగే అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈనెల 26 నుంచి 30 వరకు 5 రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.




## ప్రభుత్వ కళాశాలల టాపర్లను సన్మానించిన డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులను జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ గురువారం మహబూబ్ నగర్ ఇంటర్ విద్య కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యధికా మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులను సన్మానించడం వల్ల విద్యార్థులను ప్రోత్సహించినట్లు ఉంటుందని అన్నారు. మహబూబ్ నగర్ బాలికల జూనియర్ కళాశాలలోని రిషిక (ఒకేషనల్)లో మార్కులకు 982, సోహ ఎంపీసీలో 1000 మార్పులకు 973, జడ్చర్ల లోని జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్‌లోని శ్యాం సుందర్ (ఒకేషనల్) 1000 మార్కులకు 980, సానియా బేగం (బైపీసీ)లో 1000 మార్కులకు 971, షేక్ ఎం.డీ కిర్మానీ (బైపిసీ)లో 1000 మార్కులకు 968 ఎస్. సాయి రాం (ఒకేషనల్)లో 1000 మార్కులకు 968 సాధించారని, కళాశాలల ప్రిన్సిపల్ ల సమక్షంలో విద్యార్థులను సన్మానించారు.

## 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

మానవపాడు, ఏప్రిల్ 25 (జనం సాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ రిజ్వానా తస్నీర్ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురు వారం ర్యాలీని ప్రారంభిం చారు. ఇట్టి ర్యాలీ పలు నినాదాలతో ప్రారంభించారు. సందర్భం గా డాక్టర్ రిజ్వానా తస్నీర్ మాట్లాడుతూ.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనలు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కూడా కృషి చేయాలని.. మండల ప్రజలకు నీటి నిల్వలు ఉండకుండా ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రైడే ప్రోగ్రాం నిర్వహించాలని ఆశ కార్యకర్తలకు సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, ఫార్మసిస్టు తిరుమల రావు, తేజేశ్వరమ్మ, సోనీ, ప్రసన్న, శారద, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

మొదటి పేజీ తరువాయి..

గురవుతున్న పరిస్థితులు నెలకొన్నయన్నారు. గ్రామాలలో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. గత పది సంవత్సరాల్లో ఏనాడు కూడా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులకు గురి కాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . గత ఎన్నికల్లో అసత్య ప్రచారాలు చేసి బిజెపి , కాంగ్రెస్ ఒక్కటై నా ఓటమి కోసం పనిచేశారని ఆయన ఆరోపించారు. పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలకు అధిష్ఠానం అండగా ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే స్థానికుడైన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించాలని, ఆయన గెలిస్తే మహబూబ్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అనంతరం మహబూబ్ నగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంటు కోతలతో పరిశ్రమలు మూత పడే పరిస్థితి వచ్చిందని, సాగునీరు లేక పంట పొలాలు ఎండుతున్నా యని, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అనంతరం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా హామీలు అమలు చేయడంలో విఫలమైంద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు కావని ప్రజలకి అర్థమైందని , ప్రజల్లో కాంగ్రెస్ పై అందుకే తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది అన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు 6 గ్యారెంటీలపై పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. అనంతరం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తీసుకురావడం తో పాటు తెలంగాణ ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందనీ పార్లమెంట్ ఎన్నికలలో మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఎలా ఉండేదో, ఇప్పుడు కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలకు వివరించి చెప్పాలని పార్టీ శ్రేణులను వారు కోరారు. ఈ సమావేశంలో సాట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

మండలంలోని మగనూరు, వడ్వాట్, అడవి సత్యవార్, కొల్వూర్ తదితర గ్రామాల్లో బీజేపీ లోక్ సభ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి అరుణమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ ఓటు కాదు.. ఇది పెద్ద ఓటు.. ఈ దేశానికి ప్రధాని ఎవరో నిర్ణయించే ఓటు, ప్రజా సంక్షేమ పాలనలో మోదీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్, బీఆరెస్ కు ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని అన్నారు. మీ ప్రాంత ఆడబిడ్డను.. ఆదరించి లోక్ సభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడో కల్వకుర్తి నుంచి వచ్చినోళ్లను నమ్మితే మరోసారి మోసపోతారన్నారు. తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని.. ఇలానే ప్రజలను మోసం చేసి నోటికొచ్చినట్లు మాట్లాడిన కేసీఆర్ ఎక్కడికి వెళ్లాడో చూసాం%ొ% రేపు రేవంత్ కూ అదే పరిస్థితి వస్తుందన్నారు. దేశ అభివృద్ధి కోసం పాలమూరు అభివృద్ధి కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించి మరోసారి నరేంద్రమోదీని ప్రధాని చేయాలని డీకే అరుణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, మాగనూర్ ఎంపీపీ శ్యామలమ్మ, నాయకులు కే. సోమశేఖర్ గౌడ్, జి.బలరాం రెడ్డి, జి.నారాయణ, జయ నందన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదాల రాములు

దౌల్తాబాద్ ఏప్రిల్ 25(జనం సాక్షి)



రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్రచేస్తున్నారని పదేండ్ల బీజేపీ పాలనలో సామాన్య ప్రజానీకానికి నిండాముంచారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదాల రాములు అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదాల రాములు మట్లాడుతూ.. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా అనే దానికి ఈ లోక్ సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్‌కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370 రద్దు, రైతుల చట్టాలు ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్ల రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతన్ని మోదీ తాకట్టు పెట్టారని ఆరోపించారు.

## వెంకట్రాంరెడ్డి ర్యాలీకి భారీగా తరలిన టిఆర్ఎస్ నాయకులు

తూప్రాన్ ఏప్రిల్ 25 (జనం సాక్షి) :



మెదక్ ఎంపీ అభ్యర్థిగా బి ఆర్ఎస్ పోటీ చేస్తున్న వెంకట్ రామ్ రెడ్డి మెదక్లో భారీ ర్యాలీతో నామినేషన్ వేస్తున్న సందర్భంగా తూప్రాన్ మనోహరాబాద్ మండలాల నుంచి మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు మండలాలలోని అన్ని గ్రామాల నుండి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బస్సులలో వ్యాన్లలో సొంత వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి, సతీష్ చారి, సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి ఆంజనేయులు గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్, పురం రవి, రవీందర్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు భారీగా తరలి వెళ్లారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహిమోద్దిన్

దౌల్తాబాద్ ఏప్రిల్ 25(జనం సాక్షి)

మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన నందగారి నర్సయ్య కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు,జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహిమోద్దీన్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అన్ని వేళలా బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని అధికారం ఉన్నా, లేకున్నా ప్రజాసేవలో బిఆర్ఎస్ ఉంటుందన్నారు. వారితో పాటు టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మల్లేశంపల్లి మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ, గోవిందాపూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి గౌడ్, నాయకులు సాగర్ రెడ్డి, భూపాల్, మల్లేష్ తదితరులున్నారు.

# ప్రజాసేవకు పట్టం కట్టండి..!

## సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి విజ్ఞప్తి

**కొమురవెల్లి ఏప్రిల్ 25 (జనం సాక్షి)**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి గత 30 సంవత్సరాలుగా నిస్వార్ధంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న ప్రజా సేవకుడు జహంగీర్‌ను గెలిపించాలని సత్తిరెడ్డి కోరారు. గురువారం రోజున పోసాన్పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల కోసం సమస్యల



పరిష్కారం కోసం పోరాటం చేయలేదన్నారు కేవలం డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేటువంటి దోపిడి పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఈ సందర్భంగా పోసాని పల్లి ప్రజలను కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. బూర్జ పార్టీ నుంచి ఎన్నికైన ఎంపీలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల కష్టసుఖాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి వారిని ఓడించి ప్రజా సేవకుడిని గెలిపించి చరిత్ర సృష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామ్ సాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్ మండల నాయకులు బక్కిలి బాలకిషన్ సత్తయ్య పూస మల్లేశం పుట్ట బాబు పిట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుఫిఠం నిర్మాణంలో అందరూ భాగాస్వాములు కావచ్చు

**శివ్వంపేట ఏప్రిల్ 25 (జనం సాక్షి):**

మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నిర్మిస్తున్నా గురుఫిఠంలో ఈ నెల 26న ఉదయం 8 గంటలకు షిరిడి సాయిబాబా అలాగే దత్తాత్రేయ స్వామి పైకప్పు ( స్లాబ్ ) వేయడానికి శ్రీ గురుపిఠం చారిటబుల్ సభ్యులు శ్రీ దేవదత్తు శర్మ ఆధ్వర్యంలో టస్ట్ సభ్యులు శ్రీ సూర్యకుమార్ గౌడ్, నోముల హనుమంత్, రాజ్యం బిక్షపతి, న్యాయవాది శ్రీనివాస్ గౌడ్ లు పూజా కార్యక్రమంలో పాల్గొంటారనీ గురుఫిఠం వ్యవస్థాపక



చైర్మన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపీఠం నిర్మాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గురుపిఠంలో నిర్మించబోయే సాయిబాబా దేవాలయానికి శ్రీ సాయి భక్తులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ కాంతారావు ఒక వెయ్యి ఒక రూపాయిని మొట్టమొదటి దాతగా బుధవారం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అందజేశారన్నారు. అదేవిధంగా గూడూరు గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ 1,100 రూపాయలను అందించారు. ప్రతి ఇటుక పైన సాయినామం ముద్రించి, భక్తులందరిని ఈ మహత్తర కార్యక్రమంలో భాగాస్వాములను చేసే ఉద్దేశంతో ప్రతి భక్తుడు 100 రూపాయలు లేదా వారి స్తోమత బట్టి విరాళాలను సమర్పించవచ్చునున్నారు. ఇటుకలు 1, 5, 15, 20 ఈ విధంగా అందించి, మీ చేతుల మీదుగా ఇటుకల నిర్మాణం చేసి శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో భాగాస్వాములు కావాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ భక్తులకు పిలుపునిచ్చారు. ఆసక్తిగల భక్తులు తమ విరాళాలను శ్రీ గురుపీఠం సభ్యులు జి. సూర్య కుమార్ గౌడ్ కు అందజేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

# మెదక్ తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

శివ్వంపేట ఏప్రిల్ 25 (జనం సాక్షి):

మండల పరిధిలోని అన్ని గ్రామాల తో పాటు మండల కేంద్రం శివంపేట నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో గురువారం మెదక్‌లో జరిగిన బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మెదక్‌కు తరలిన వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు మన్సూర్, జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, మండల పరిషత్ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల పరిషత్ కోప్షన్ సభ్యులు లాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ములుగు నాగేశ్వర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, మండల యూత్ విభాగం అధ్యక్షులు తాటి పవన్ గుప్తా, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి, కార్మిక



విభాగం జిల్లా నాయకులు సిల్వరి వీరేష్, మర్రి మహేధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొత్తపేట యధాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి హన్మంత్ రెడ్డి, గొర్రె వెంకట్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పార్టీ శ్రేణులు తరిలారు.

# అక్రమ మద్యం పట్టివేత..!

**హుస్నాబాద్, ఏప్రిల్ 25(జనంసాక్షి)**

అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మలిచెరువు తాండ గ్రామంలో గుగులోత్ అలియా తన కిరాణా షాపులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, అక్కన్నపేట పోలీసులు కలసి రైడ్ చేసి 31.330 లీటర్ల బీరు బాటిల్లు, విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ..ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపిన బహిరంగ ప్రదేశంలో ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.





## నూజివీడు సీడ్స్ ఆద్వర్యంలో రైతుల సమ్మేళనం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 25(జనం సాక్షి)**

నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో రైతు సమ్మేళం నిర్వహించారు. మార్కెటింగ్ సీనియర్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వాన కాలంలో సాగు చేసే పత్తి,వరి,మొక్కజొన్న పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించి అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలన్నారు. వెదజల్లే పద్దతిలో వరి సాగు పై మేలుకోవలు యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్ కుమార్, రాజగౌడ్,నూజివీడు సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ తుమ్మల లాలు యాదవ్, డీలర్ నాగప్ప, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మోడీ పాలనను అంతమొందించడమే సిపిఐ (ఎం) పంతం

### సిపిఐ (ఎం) మండల కార్యదర్శి వెంకట్ మావో

**చేర్యాల ఏప్రిల్ 25 (జనం సాక్షి):**

మోడీ పాలనను అంతమొందించడమే సిపిఐ (ఎం) పంతం అని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి వెంకట్ మావో అన్నారు. గురువారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మత రాజకీయాలకు పాల్పడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐఎం అభ్యర్థిని గెలిపించాలని ఆయన తెలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్, శాఖ కార్యదర్శి గుండ్ర రవి ,కొంగరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ అభిమాని కరీంనగర్ ఎంపీగా నామినేషన్

**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమాని, భారత రాష్ట్ర సమితి బీసీ సెల్ జిల్లా నాయకులు కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు గురువారం సిద్దిపేట జిల్లాలో అత్యంత ప్రసిద్ధి పొందిన కొనాయిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రతి పుట్టినరోజును పురస్కరించుకొని వారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో హుస్నాబాద్ నుండి వేములవాడ, కొండగట్టు, యాదగిరిగుట్ట వరకు గత ఏడాది ఇక్కడ నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు సైకిల్ యాత్ర చేశాను. కేసీఆర్ అంటే ఏంతో భక్తి ఉంది వారు నాకు ఎంపీ టికెట్ ఇవ్వకపోవడం చాలా ఆవేదన కీ గురైయ్యాను. గులాబీ పార్టీ కీ నేను ఓనర్‌ని, గత పదేళ్లలో కేసీఆర్ భి ఫామ్ మీద గెలిచినా వాళ్ళు నేడు పార్టీ మారి కేసీఆర్‌ని విమర్శస్తున్నారు.



## పేదింటి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పీటిసి

**శివ్వంపేట ఏప్రిల్ 25 (జనం సాక్షి):**
మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన బోయిని సతీష్ యాదవ్ కూతురు వివాహానికీ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యుడు, స్థానిక జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామచందర్ గౌడ్ ద్వారా 10 వేల రూపాయలు పంపించడం జరిగింది. ఈ డబ్బులను గురువారం జరిగిన వివాహం లో రాంచంధర్ గౌడ్ పెళ్లి కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కవిత మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎరుకలి సాయిలు, బిక్షపతి తదితరులు ఉన్నారు.



## విశాల్ జనసభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ బిబీ పాటిల్

**అల్లాదుర్గం ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
ఈనెల 30న జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని విశాల్ జనసభ ఏర్పాట్లను జహీరాబాద్ బిబీ పాటిల్ గురువారం పర్యవేక్షించారు. అల్లాదుర్గం జాతీయ రహదారి ఐబి ప్రక్కన నిర్వహించే సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు పరిశీలించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సభ విజయవంతం చేసేందుకు కార్యచరణ ప్రారంభించారు. సభ విజయవంతం అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మం తదితరులున్నారు.



## ఘనంగా రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 25 :**
చేర్యాల మండల పరిధిలోని ఆకునూర్ గ్రామమంలోని రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం గురువారం రెండవ రోజు కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాధవానంద సరస్వతి స్వామి వారు శ్రీ గురు మాదనానంద సరస్వతి పీఠాధీశులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చారు.

# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ రాందాస్

**అచ్చంపేట/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25(జనం సాక్షి):**
సలేశ్వరం జాతరలో అచ్చంపేట సర్కిల్ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామావత్ రాందాస్ మానవత్వం చాటుకున్నాడు. సలేశ్వరం జాతర ముగింపు సందర్భంగా. నాగర్ కర్నూల్‌కు చెందిన 80 సంవత్సరాలు గల వృద్ధురాలు నడవలేని పరిస్థితిలో అవస్థలు పడడం చూసిన కానిస్టేబుల్ రాందాస్ చలించిపోయాడు. తన ఉన్నతాధికారి అయిన అచ్చంపేట సీఐ రవీందర్ అనుమతితో ఆ వృద్ధ మహిళను సలేశ్వరం జాతరలోని గుండం నుండి పైకి తన భుజాలపై మోసుకుంటూ వచ్చి నాగర్ కర్నూల్‌కు పంపించడం జరిగింది. రాందాస్ మానవత్వం, సేవాభావం పట్ల ప్రజలు, ఉన్నతాధికారులను కానిస్టేబుల్ రాందాస్ ను కొనియాడారు.



# సీఎం భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ యువ నాయకులు రాకేష్ శెట్కార్



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 25( జనం సాక్షి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 26 శుక్రవారం మెదక్ పార్లమెంటు పరిధిలోని పెద్ద శంకరంపేట్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని కాంగ్రెస్ శ్రేణులు సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ కాంగ్రెస్ యువ నాయకులు రాకేష్ శెట్కార్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సురేష్ శెట్కార్ ప్రచారం నిమిత్తం సీఎం హాజరవుతున్నట్లు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరైసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఈతకు వెళ్లి చెరువులో పడి బాలుడు మృతి

**దౌల్తాబాద్ ఏప్రిల్ 25(జనం సాక్షి )**
చెరువులో పడి ప్రమాదవశాత్తు బాలుడు మృతి చెందిన ఘటన కోనాయిపల్లి గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనాయిపల్లి గ్రామానికి చెందిన బాణాపురం బిక్షపతి కుమారుడు నితిన్ (10) బాలుడు దౌల్తాబాద్ విఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో పెళ్లికి వచ్చి అయిపోయిన తర్వాత గ్రామ శివారులోని మల్లారెడ్డి చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బాలుడు చెరువులో మునిగి మృతి చెందాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని బాలుడి మృతదేహన్ని బయటకు వెలికితీసి పంచానామా చేశారు. శవ పరీక్ష నిమిత్తం గజ్వేల్ ప్రాంతీయ దవాఖానాకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సాయిలు తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

### శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

**ఆత్మకూరు ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
ఆత్మకూరు మండల కేంద్రంలో స్వప్న ఎంటర్ప్రైజెస్ అధినేత చిన్న షాపులో ఎంటర్ప్రైజెస్ ప్రారంభం చేసి అంచలంచలుగా ఎదుగుతూ ఆత్మకూరు పట్టణంలోని అత్యంత వ్యాపారవేత్తగా తన జీవితాన్ని కొనసాగిస్తూ గురువారం మధ్యాహ్నం అనారోగ్యముతో బాధపడుతున్న పద్మశాలి గోరంట్ల వెంకటేష్ మూడు గంటల సమయంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఇంటర్‌లో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య

### మృతుని అంత్యక్రియల నిమిత్తం 10 వేల ఆర్థిక సాయం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
హన్వాడ మండలం మునిమోక్షం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి బతికే గణేష్ ఇంటర్మీడియట్ లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై హాత్మహత్య కు పాల్పడ్డాడు . విషయం తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు మహబూబ్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం. సురేందర్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సురేందర్ రెడ్డితో పాటు మునిమోక్షం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కో ఆర్డినెటర్ జే. వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు వై. భాగవంతయ్య, వై. శ్రీనివాసులు, డి. భీమయ్య, వై. కిష్టయ్య, కె. రాములు ఎ. చారి, అంజిలయ్య, బి. మల్లేష్, నాగయ్య తదితరులు ఉన్నారు.

